నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

వనపర్తి

బుధవారం 13 డిసెంబర్ 2023
WEDNESDAY, DECEMBER 13, 2023

JOGULAMBA GADWAL WANAPARTHY

పేజీలు : 8
PAGES


- అమావాస్యతో ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- మొక్కులు చెల్లించుకున్న ప్రజలు
- కార్తీక దీపాలు వెలిగించిన మహిళలు

సెంటర్ స్ప్రెడ్‌లో..



# కార్తీక సందడి

నదీ అగ్రహారంలోని పూర్ణలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

ఓటరు నమోదు, తప్పొప్పులకు ఎన్నికల సంఘం మరోసారి అవకాశం కల్పించింది. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జనవరి ఒకటో తేదీ నాటికి 18ఏండ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించింది. జనవరి 5వ తేదీలోగా కొత్త దరఖాస్తులను పరిశీలించి మార్పులు, చేర్పులు చేపట్టనున్నారు. 6వ తేదీన ముసాయిదా జాబితా విడుదల చేస్తారు. 22వ తేదీన అభ్యంతరాలను స్వీకరించి ఫిబ్రవరి 8వ తేదీన తుది జాబితాను జిల్లా ఎన్నికల సంఘం అధికారులు విడుదల చేయనున్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది.

*- నాగర్‌కర్నూల్, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ)*

# మరో చాన్స్



- ఓటరు జాబితా సవరణకు అవకాశం
- జనవరి నాటికి 18 ఏండ్లు నిండితే ఓటు హక్కు
- లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఎలక్షన్ కమిషన్ చర్యలు
- 20 నుంచి ప్రక్రియ ప్రారంభం
- బూత్‌స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు

సెంటర్ స్ప్రెడ్‌లో..



వారబంది ప్రకారం నీటిని విడుదల చేయడంతో వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ సమీపంలో జూరాల ప్రధాన కాల్వలో తక్కువగా పారుతున్న నీరు

# అన్నదాత అయోమయం

- జూరాల ప్రాజెక్టు కింద ప్రశ్నార్థకంగా పంటల సాగు
- వానకాలం సీజన్‌లో వారబందితో కాల్వలకు నీటి విడుదల
- ప్రాజెక్టుల్లో తగ్గుముఖం పట్టిన నిల్వలు
- యాసంగి పంటకు నీటి సరఫరాపై సందిగ్ధత
- నేడు హైదరాబాద్‌లో ఎస్‌సీఐడబ్ల్యూఏఎం సమావేశం
- సాగు, తాగునీటి కేటాయింపులపై చర్చించే అవకాశం

సెంటర్ స్ప్రెడ్‌లో..

జూరాల ప్రాజెక్టు కింద క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వర్షాలు కురవకపోవడం, ఎగువ నుంచి వరద రాకపోవడంతో ప్రాజెక్టుల్లో తగినంత నీటి నిల్వలు లేవు. దీంతో దాదాపు రెండు నెలల నుంచి వానకాలం సీజన్ పంటలకే వారబంది ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. ఈ పంట చేతికి వచ్చిన వేళ.. యాసంగి సాగు రైతులను సందిగ్ధంలోకి నెట్టింది. ప్రధానంగా జూరాల ప్రధాన ఎడమ కాల్వపై ఆధారపడి సిస్తులు చేసే రైతన్నలు ఎటూ తేల్చుకోలేక సతమతమవుతున్నారు. ఆయా ప్రాజెక్టుల కింద యాసంగి సాగుకు సంబంధించి హైదరాబాద్‌లో బుధవారం ఎస్‌సీఐడబ్ల్యూఏఎం (స్టేట్ లెవల్ కమిటీ ఫర్ వాటర్ ఇంటిగ్రేటెడ్ వాటర్ ప్లానింగ్ అండ్ మేనేజ్‌మెంట్) సమావేశం నిర్వహించనున్నారు. ఇందులో సాగు, తాగునీటి కేటాయింపులపై చర్చ జరగనున్నది. అనంతరం అధికారులు సాగు వివరాలను వెల్లడించనున్నారు.

*- వనపర్తి, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ)*



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి, చిత్రంలో ఎమ్మెల్యేలు బండ్ల, విజయుడు, ఎమ్మెల్సీ చల్లా, కలెక్టర్ క్రాంతి

## అవినీతికి పాల్పడితే సహించం

- అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం
- ప్రజలకు మెరుగైన పాలన అందిస్తాం..
- ప్రాజెక్టుల పనులపై నివేదిక అందజేయాలి
- ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

8

## సీరియల్ కిల్లర్ అరెస్ట్

- తాంత్రిక పూజల నెపంతో 11 మంది హత్య
- 8 కేసుల్లో నిందితుడిగా ఉన్న సత్యనారాయణ
- పాయిజన్ బాటిల్స్, ఫోన్లు, సిమ్‌కార్డులు, కారు స్వాధీనం
- జోగులాంబ గద్వాల డీఐజీ ఎల్ఎస్ చౌహాన్

5



వివరాలు వెల్లడిస్తున్న డీఐజీ